# మనిషిలో మనిషి



**లక్ష్మిభారతిరెడ్డి**

**భు**జంమీద ఎవరో తడిమినట్లుంటే తల త్రిప్పి చూశాడు ఎంగిటిగాడు. ఎదురుగా అతని కుమారుడు రంగడు.

పదిపైసలిస్తె పీచు మిఠాయి కొనుక్కుంటానన్నట్లు సైగలతో చెపుతున్నాడు. రంగడు వాడి భావాలు, మాటలు అన్నీ సైగల్తోనే చెప్పగలడు. ఎవరేది చెప్పదల్చుకున్నా వాడికీ సైగలతోనే చెప్పాలి. నోటితో చెప్పినా అర్థంకాదు. ఏ జన్మలో తెలీక చేసిన పాపమో, వాడు చేయని పొరపాటులకు ఆ దేవుడు పెట్టిన శాపమో లేక మనుషులతో పై వాడు ఆడుతున్న నాటకమోగానీ రంగడికి పుట్టుకతోనే మూగ, చెవుడు వచ్చాయి. మనిషి మూగయితే మనసు మూగపోదు. చెవులు చెప్పిన మాట వినకున్నా మూగ సైగలే మనసును తాకే మాటలు కాకపోవు.

వేసుకున్న ఖద్దరు బాడీ సైడు జేబుల్లోనికి చెయ్యేసిన ఎంగిటిగాడి చేతికి పావలా నాణెం తగలడంతో తీసి కొడుకుకు ఇచ్చి ప్రేమగా నుదుటన ముద్దు పెట్టుకున్నాడు.

పావలా దొరికినందుకు గంతులేస్తూ వెళ్ళిపోయాడు రంగడు.

దేవుడు ఎంత నిర్దయుడు! నిర్దోషులకు ఎందుకు శిక్ష వేస్తాడు?

ఆకాశం వంక చూసి నిట్టూర్చాడు ఎంగిటిగాడు. సుబ్బులు ఏదో పని పూర్తిచేసుకుని చేతికంటిన తేమను పైటకొంగుతో




**మనుషులకు "వాహనాలు" ఎందుకు?**

"యాక్సిడెంట్లు" చెయ్యడానికి!

✳ ✳ ✳

**కాశీలో "గంగ" దేనికి?**

మునగడానికి!

✳ ✳ ✳

**జిల్లాలకు "కలెక్టర్లు" ఎందుకు?**

"కలెక్షన్లూ" - "ఎలక్షన్లూ" చూసుకోడానికి!

✳ ✳ ✳

**"రాముడు", "రావణుడు"కి ఏమవుతాడు?**

యుద్ధంలో ఎదురవుతాడు!

✳ ✳ ✳

**"మూర్ఖుడు" అంటే ఎవరు?**

"నాడా" దొరికిందని "గుర్రాన్ని" కొనేవాడు!

✳ ✳ ✳

**స్త్రీ పురుషులకు "వివాహం" దేనికి?**

"పిల్లల్ని" కనడానికి!

✳ ✳ ✳

**"పెళ్ళాం ఊరెళితే"....?**

"అప్పలమ్మ" కూడా "అప్సరస"లా కనబడుతుంది!

✳ ✳ ✳

**"తల్లి"కీ, "చెల్లి"కీ "తేడా" ఏమిటి?**

ఒకరు "కూడబెడతారు" - మరొకరు "కూడా పెట్టుకెడతారు"!

✳ ✳ ✳

**ఇంట్లో "శ్రీమతి" దేనికి?**

"పోపులడబ్బా"లో "చిల్లర" దాచుకోడానికి!

✳ ✳ ✳

**"గుర్రప్పందాలు" ఎందుకు?**

నాలుగు "మేడలు" కొనడమో, లేక నాలుగు "వీధులు" అడుక్కోవడమో తేల్చి చెప్పడానికి!

---

తుడుచుకుంటూ గుడిసెలో నుండి బైటకొచ్చింది.

'రవ్వ సద్దికూడెట్టవే, ఏటికి పోవాల' వల సరిచేసుకుంటూ భార్య సుబ్బులుతో అన్నాడు ఎంగిటిగాడు.

"సద్దిలోకి ఎర్రగడ్డా? పచ్చిమిరపకాయా?"

"రెండు నిమ్మ దబ్బలు చాలు"

సత్తు గిన్నెలో సద్దెన్నం తింటూ మధ్యమధ్యలో నిమ్మదబ్బ నంజుకుంటూ 'నువ్వు తిన్నావంటే!' భార్యను ప్రశ్నించాడు.

"లేదు మావా! మూడు రోజులు అయింది గుడ్డలు ఉతికి. ఆ పనైపోయినాక తింటాలే" అంది తను.

సద్దెన్నం తిని చెయ్యి కడుక్కుంటున్న ఎంగిటిగాడు ఎవరో కొత్త వ్యక్తి తన గుడిసెవైపు రావడం గమనించి పై కండువాతో చేతులు తుడుచుకుని అతనివైపే చూడసాగాడు. ఆ కొత్త వ్యక్తి సరాసరి ఎంగిటిగాడినే సమీపించి....

"ఇక్కడ వెంకటయ్యగారంటే ఎవరండీ?" అని ప్రశ్నించాడు.

"ఎంకటయ్యగోరా? ఆ పేరు గల వాళ్ళెవ్వరూ ఇక్కడ లేరయ్యా" తదేకంగా అతన్నే చూస్తూ జవాబు చెప్పాడు.

"అదేవిటి మావా? ఎంకటయ్య అంటే అది నీ పేరేగా!" అని సుబ్బులు గుర్తుచేసేంత వరకు తన పేరు తనకే గుర్తు లేదతనికి.

ఊళ్ళో పిల్లలు, పెద్దలు అంతా వాడిని "ఎంగిటిగా"నే పిలుస్తారు. దాంతో పెద్దలు పెట్టిన పేరు మూలపడిపోయింది. సుబ్బులు ఐదో తరగతి వరకు చదివింది. ఉచ్చీపచ్చిగా సంతకమూ చేయగలదు. వేలిముద్ర గాడు ఎంగిటిగాడు.

నిలబెట్టి ఉన్న నులకమంచం వాల్చి దానిపై నల్లటి దుప్పటి పర్చి కూర్చోమన్నాడా కొత్త వ్యక్తిని. అతను కూర్చున్న తర్వాత

"సెప్పండయ్యా, ఎందుకొచ్చారు? తమరెవరు? నాతో పనేవిటి?" వినయంగా అడిగాడు.

"నిన్ను ఇంటర్‌వ్యూ చేద్దామని!"

"ఇంటరా? అది పైర్లకు కొట్టే పురుగుల మందు కదండి!"

"ఇంటర్‌వ్యూ అంటే ఆ ఇంటరు కాదయ్యా! నేను నిన్ను కొన్ని ప్రశ్నలు అడుగుతాను. వాటికి నువ్వు సమాధానం చెప్పాలి".

"పెశ్నలా...!"


"అవును. నేను 'సమాజం' పత్రిక జర్నలిస్టుని.

"పెశ్నలెందుకు అడుగుతారు?"

"ఎందుకంటావేంటయ్యా వెంకటయ్యా! మొన్నటి రోజు స్కూలు పిల్లల బస్సొకటి పెన్నలో పడిపోతే, ముప్పయి మంది పిల్లల్ని నువ్వు రక్షించలా? ఆ సంఘటనకు సంబంధించి కొన్ని వివరాలడిగి మా పేపర్లో వేయిస్తా". అప్పుడర్థమయ్యింది అసలు విషయం ఎంగిటిగాడికి. మొన్న తను పెన్న నదిలో చేపలు పడుతుండగా కొవ్వూరు నుండి నెల్లూరుకు బడిపిల్లల్ని తీసుకెళ్తున్న బస్సొకటి తన కళ్ళముందే బ్రిడ్జిపై నుండి పెన్నలోకి పడిపోయింది. ఆ నదిలోనే చేపలు పడుతున్న వెంగటిగాడు అది చూసి పడవ లోంచి నదిలోకి దూకి ముప్పయి మంది పిల్లల్ని రక్షించి తన పడవ సాయంతో వారందరినీ ఒడ్డుకు చేర్చాడు.

"అడగనా?" రాసుకోవడానికి పెన్నూ, పేపరూ సిద్ధం చేసుకుంటూ అడిగాడు జర్నలిస్టు.

తలూపాడేగానీ అతనేం అడుగుతాడో



## మళ్ళీ వినీత్

'ఆరోప్రాణం', 'ప్రేమదేశం' వంటి చిత్రా ల్లో నటించిన హీరో వినీత్ కెరీర్ ఎక్కడ వేసిన గొంగళి లాగే అక్కడే ఉండిపోయింది. ఇప్పటికీ అతను హీరో అవకాశాల కోసం కష్టపడు తున్నాడు. కొంత గ్యాప్ తరువాత వినీత్ తాజాగా తెలుగులో ఓ చిత్రంలో నటిస్తున్నాడు. తమిళంలోనూ మంచి గుర్తింపు ఉన్న వినీత్ తమిళం, తెలుగు, మళయాళంలో నటిస్తున్నాడు. అయితే ఏ ప్రాంతంలోనూ పెద్ద హీరో కాలేకపో యాడు. అందుకే ఒకే పడవలో కాలు పెట్టాలంటారు పెద్దలు.

ఇతనేం చెప్పాలో అర్థంకాలేదు ఎంగిటిగాడికి.

"నీ పేరు?"

"ఎంకటయ్యండి. ఊళ్ళో అంతా నన్ను ఎంగిటిగాడు అని పిలుస్తారండి. ఇది నా భార్య సుబ్బులండి" భార్యను కూడా పరిచయం చేస్తూ చెప్పాడు.

"ఏం చేస్తుంటావు?"

"పెన్నా నదిలో చేపలు పట్టుకుని నెల్లూరు టౌన్‌లో అమ్ముతుంటాను".

"ఆ రోజుటి బస్సు ప్రమాదం గురించి వివరంగా చెబుతావా?"

వివరంగా వివరించాడు ఎంగిటిగాడు.

"శెభాష్! నువ్వు చేసిన ఈ సాహసానికి, నీ మానవత్వానికి గౌరవంగా నీకు టౌన్‌క్లబ్ వారు 'అవార్డ్ ఫర్ హ్యూమానిటీ' అన్న బిరుదుతో పాటు ఐదు వేలు నగదు బహుమతిని ఇవ్వాలని నిర్ణయించారు. సంతోషమేనా?"

"ఐదు వేలు డబ్బు, అదేదో బిరుదూనా? ముప్పయి మంది పిల్లల ప్రాణాల విలువ అంతేనయ్యా?"

"అంటే ఇంకా ఎక్కువ ఆశిస్తున్నావా?"

"లేదు!"

"మరి!"

"బాబూ! మీరంతా గొప్పగా చదువుకున్నోళ్ళు. మీకు సెప్పేంతటోడిని కాదు. కానీ, ముప్పయి ప్రాణాల ఖరీదు అయిదు వేలే అయితే, ఇదో అయ్యా!... ఇటు చూడు ఇది నా సొంత గుడిసె. దీన్ని అమ్మేస్తే పదివేలు వస్తాయి. "ఆ డబ్బంతా నీకే ఇచ్చేస్తాను. ప్రాణాలు పోగొట్టుకున్న మిగతా ఆ పిల్లల్ని బతికించండి. ఆ అమ్మా అయ్యల కడుపుకోతకు మందియ్యండి. డబ్బట, డబ్బు..."

"నీ ఉద్దేశం ఏమిటో? అసలు నువ్వు చెప్పదల్చుకున్నదేవిటో?నాకు బొత్తిగా అర్థం కావటంలేదు. డబ్బు ఎక్కువ ఆశిస్తూ నా సాహసానికి ఇంతేనా అని ఎద్దేవా చేస్తున్నావో? లేక మరే ఉద్దేశంతో అంటున్నావో...?"

"నాకు డబ్బు, బిరుదూ ఏవీ వొద్దయ్యా..."

"మరికేం కావాలి?"

"మళ్ళీ మళ్ళీ ఇలాంటివి జరక్కుండా, జరిగి బతుకుల్లో సీకట్లు కమ్ముకోకుండా గవర్నమెంటోరిని జేగర్తలు తీసుకోమని రాయండి. సచ్చాక ఇచ్చే పరిహారం కంటే ఆ డబ్బునే ఇలా జరక్కుండా సూసేదానికి ఖర్చుపెట్టమని సెప్పండి. కొందరు డైవోర్లు తాగి, మత్తుమందు లేసుకుని డూటి సేత్తన్నారు. అనుమానం ఉన్న అలాంటివోర్ని డూటీ ఎక్కేముందే సెకింగ్ సేయమని సెప్పండి. సందేహాలున్న రూట్లల్లో, దార్లలో సెకింగ్ ఆఫీసర్లని పెట్టమనండి. జరిగాక పెట్టే ఖర్చు కంటే అదేదో జరక్కుండా సూసేందుకు పెడితే పేణాలయినా నిలబడతాయి. అయినా పేణాల ముందు పైసలు ముఖ్యం కావు".

"నీ సూచన బాగుంది. పేపర్‌లో నువ్వు చెప్పినట్లుగానే రాయిస్తాను.

"ఇంతకూ బహుమతి వద్దా? పోనీ ఇంకేం కావాలి?"

"దీవెనలు..."

"ఎవరివి?"

"చావు గడపదాకా వెళ్ళి తిరిగొచ్చిన పిల్లలవి. వాళ్ళ అమ్మా అయ్యల దీవెనలు. వీడు నా కొడుకు పేరు రంగడు. మా కర్మ, పుట్టుకతోనే మూగ చెవుడు. వేలకు వేలు పెట్టి పెద్దపెద్ద ఆపరేషన్లు చేయించలేను. వాడి రాతెలాగున్నా బతికినంత కాలం బాగుండాలని అంతే దీవిస్తే చాలు. అంతమంది దీవెనల్లో ఏ ఒక్కరి దీవెన అయినా నిజం కాకపోదు. ఎవరో డబ్బిస్తారనో, ఏదో బిరుదులు తగిలిస్తారనో ఆశించి నేనీ పని చేయలేదు. అది మనిషిగా నా ధర్మం. ఎందుకంటే నాకూ ఒక కొడుకున్నాడు. వాడెలాంటి వాడైనా, వాడికేదైనా జరిగితే మా కడుపెలా కాలుతుందో మాకు తెలుసు. అలాంటి తాపత్రయమే అందరిదీ.

వస్తాను బాబూ! నీ డూటీకి నువ్వొచ్చినావు. నా డూటీకి నేను పోవాల. లేకపోతే పూట గడవదు. నీటిలో నున్న చేపలపై ఆధారపడ్డ ఏటి బతుకులు మావి." అని భుజాన వలేసుకుని వెళ్ళిపోతున్న ఎంగిటిగాడి వైపు, ఆ మనిషిలోని 'మనిషి' వైపు చూస్తుండిపోయాడు ఆ జర్నలిస్టు. ✻

